కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

"పత్రం పుష్పం ఫలం తోయం"

అన్నదాంట్లో ఒక విచిత్రమైన అంతరార్థం వుంది.

01. "పతంత్యనేతీతి - పత్రం" అంటే - 'పడిపోయేది పత్రం'. 'మనిషిని పడేసేది - మనస్సు కాబట్టి - మనస్సే పత్రం'

02. "పుష్పతీతి పుష్పం" - అంటే 'వికసించేది పుష్పం - మనిషిలో వికసించేది బుద్ధి కాబట్టి - బుద్ధియే పుష్పం'

03. "ఫలతి - విశీర్యతే ప్రహార్యైః ఇతి - ఫలం" - 'ప్రహారైః అంటే వేటుల చేత, విశీర్యతే = పగులునది - ఫలం. జ్ఞానబోధ అనే దెబ్బల చేత పగిలేది మనలోని 'అహంకారం' కాబట్టి, 'అహంకారమే - ఫలం'!

04. "త్రాయతేప్రాయతేతి - తోయం" - రక్షించేది కనుక తోయం. సోహం భావంతో ఉన్నప్పుడు ధ్యేయాన్ని సరిగ్గా గుర్తుంచుకుని క్రమక్రమంగా రక్షించేది చిత్తమే కాబట్టి ఈ చిత్తమే - తోయం.' భగవంతునిలో ఐక్యభావన కలిగినపుడు పరవశంలో కలిగే ఆనందాశ్రువులే ఈ తోయం. ఐక్యభావన చిత్త లక్షణం కాబట్టి 'చిత్తమే - తోయం'.

- - - = - - -

Kiron Type Institute